**బిమ్‌స్టెక్ వార్షిక యువ దౌత్యవేత్తల చర్చా కార్యక్రమం**

నవంబర్ 19, 2025

న్యూఢిల్లీలోని సుష్మా స్వరాజ్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఫారిన్ సర్వీస్ (SSIFS) వద్ద 'బిమ్‌స్టెక్ వార్షిక యువ దౌత్యవేత్తల చర్చా కార్యక్రమం' ప్రారంభించబడింది. విదేశాంగ మంత్రిత్వ శాఖ చేపట్టిన ఈ చొరవ బంగాళాఖాతం ప్రాంతంలోని యువ దౌత్యవేత్తల మధ్య సహకారాన్ని బలోపేతం చేయడానికి భారతదేశం చేస్తున్న ప్రయత్నాలలో భాగం.

2. వారం పాటు నిర్వహించబడే ఈ కార్యక్రమంలో బంగ్లాదేశ్, భూటాన్, మయన్మార్, నేపాల్ మరియు శ్రీలంక నుండి పద్నాలుగు మంది యువ దౌత్యవేత్తలు  పాల్గొంటారు. ఇది భూరాజకీయ మరియు భూఆర్థిక పరిస్థితులను పరిశీలించడానికి కొత్త దృష్టికోణాలను వారికి పరిచయం చేస్తుంది, అలాగే ఈ ప్రాంతంలో సహకారానికి అవసరమైన  ప్రధానమైన అంశాల పై అవగాహన కల్పిస్తుంది.

3. భారతదేశం యొక్క నెయిబర్‌హుడ్ ఫస్ట్ మరియు యాక్ట్ ఈస్ట్ పాలసీల స్ఫూర్తితో, ఈ ప్రాంతంలో మన సంస్థాగత మరియు సామర్థ్య నిర్మాణ  ప్రయత్నాలను బలోపేతం చేయడంలో భాగంగా, బ్యాంకాక్‌లో 6వ బిమ్‌స్టెక్ శిఖరాగ్ర సదస్సులో ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ ఈ కార్యక్రమాన్ని ప్రకటించారు.

న్యూఢిల్లీ

నవంబర్ 18, 2025